జగదేవ్‌పూర్ : తహసీల్‌లో జెండావిష్కరణ లో తహసీల్దార్ కృష్ణమోహన్, పాల్గొన్న సిబ్బంది

వర్గల్ : గౌరారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో జెండావిష్కరణలో పోలీస్ సిబ్బంది

మద్దూరు(ధూళిమిట్ట): మద్దూరులో జెండా ఎగురవేస్తున్న బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం

రాయపోల్: దౌల్తాబాద్ తహసీల్ వద్ద జాతీయ జెండాను అవిష్కరిస్తున్న తహసీల్దార్ సుజాత

స్వాతంత్ర్య సంబురం

హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ లో మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ జెండావిష్కరిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

అక్కన్నపేట: గ్రామ పంచాయతీ వద్ద జెండాకు వందనం చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

సిద్దిపేట టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థుల కవాత్

సిద్దిపేట జిల్లాలో గురువారం స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్నంటాయి. త్రివర్ణ పతాకం రెపరెపలాడింది . ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంఘాల యూనియన్ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారుల వేషధారణ అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.

-సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, ఆగస్టు 15

చేర్యాలలో మున్సిపల్‌లో జాతీయజెండావిష్కరిస్తున్న చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి

తొగుట పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీఐ లతీఫ్

కొండపాక : దుద్దెడ ప్రాథమిక పాఠశాలలోవిద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న రుద్ర పవర్ ఆఫ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

సిద్దిపేట : లాల్ కమాన్ వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన మున్సిపల్ చైర్ పర్సన్ మంజులారాజనర్సు

గజ్వేల్ : ప్రజ్ఞాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి ప్రెసిడెంట్ సునీతరెడ్డి, సెక్రటరీ ఉమారాణి

ములుగు : ఉద్యాన వర్సిటీలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న వీసీ నీరజా ప్రభాకర్

ములుగు పీఏసీఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణలో చైర్మన్ అంజిరెడ్డి

కొమురవెల్లి : తహసీల్‌లో జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ లక్ష్మీనారాయణ, సిబ్బంది

హుస్నాబాద్‌టౌన్: మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

మిరుదొడ్డి: తహసీల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ వీరేశ్

మర్కూక్ తహసీల్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అరీఫా

జాతిపిత సేవలు నేటితరానికి ఆదర్శం

వర్గల్: దండుపల్లిలో మహాత్మగాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

వర్గల్, ఆగస్టు 15 : జాతిపిత మహాత్మాగాంధీ దేశానికి చేసిన సేవలు ప్రపంచ స్వాతంత్ర్య ఉద్యమాలకే కాకుండా నేటితరానికి ఎంతో ఆదర్శమని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. వర్గల్ మండలం దండుపల్లిలో మాజీ ఎంపీపీ లారమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ విగ్రహావిష్కరణలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకు లు పాల్గొన్నారు.

ఏకో ఫ్రెండ్లీ రాఖీల పంపిణీ

మద్దూరులో ఏకో ఫ్రెండ్లీ రాఖీలు ధరించిన అధికారులు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 15 : మద్దూరు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా తయారు చేసిన ఏకో ఫ్రెండ్లీ రాఖీలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ రాఖీలకు బదులుగా ఏకో ఫ్రెండ్లీ విధానంలో పువ్వులు, ఆకులతో తయారు చేసినట్లు తెలిపారు. ప్లాస్టిక్ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు మలిపెద్ది మల్లేశం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మేక మల్లేశం, నాయకులు కాసర్ల కనకరాజు, మంద సుమన్, పీవీ నర్సింహా రెడ్డి, భూర్గు శంకర్, రాజు, ముంతాజ్ హుస్సేన్, ఫసీ ఆహ్మద్, బోయిని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన పోలీసులు

చేర్యాల పీఎస్ ఆవరణలో మొక్కలు నాటుతున్న సీఐ

చేర్యాల, ఆగస్టు 15 : పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో గురువారం సీఐ ఎల్. శ్రీను ఆధ్వర్యంలో పోలీసులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ స్టేషన్‌లో జెండావిష్కరించిన అనంతరం పంద్రాగస్టు సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో పోలీస్‌స్టేషన్‌లో నాటిన మొక్కలను సంరక్షిస్తున్నామని, కొత్తగా మరిన్నీ మొక్కలు నాటినట్లు తెలిపారు. ఎస్సై నీరేశ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్, పీసీలు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వానం

మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న నాయకులు

కొమురవెల్లి, ఆగస్టు 15 : కొమురవెల్లి మండలంలోని రంగసాగర్‌లో నూతనంగా నిర్మించిన యాదవ సంఘం భవన ప్రారంభోత్సవానికి గురువారం మంత్రిని ఆహ్వానించారు. చేర్యాల మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో యాదవ సంఘం నాయకులు మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కలిసి ఆహ్వానపత్రికను అందజేయడంతో పాటు గొంగడితో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు బైరగోని ప్రసాద్‌గౌడ్, రాంసాగర్ మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, యాదవ సంఘం నాయకులు గంగుల మల్లయ్య, గంగుల ఐలయ్య, దువ్వల రాజయ్య, కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

గజ్వేల్, ఆగస్టు 15 : మున్సిపల్ పరిధిలోని ముట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన చింతకింది మహేందర్ అనారోగ్యంతో రెండు రోజుల కింద మృతిచెందాడు. కుటుంబ సభ్యులకు గజ్వేల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్థికసాయం అందజేశారు. అధ్యక్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి మస్కూరి కిష్టయ్య, తాలూకా అధ్యక్షుడు మన్నె కృష్ణ, నాయకులు ఎల్లయ్య, సత్యనారాయణ, తుమ్మ శ్రీనివాస్, యాదగిరి, బాల్ నర్సయ్య, మైసస్వామి, బాలయ్య, యాదగిరి పాల్గొన్నారు.

కేబుల్ దొంగల అరెస్టు

మోటరు కేబుల్ దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

సిద్దిపేట టౌన్, ఆగస్టు 15 : వ్యవసాయ బావుల వద్ద బోరు మోటర్ల కేబుల్ దొంగలిస్తున్న ఘరానా దొంగలను సిద్దిపేట పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు టూటౌన్ సీఐ ఉపేందర్ వివరాలను వెల్లడించారు. సిద్దిపేట రేణుక నగర్ కాలనీ చెందిన పర్వతం పోచయ్య, పర్వతం రాజు, రాకేశ్, ఖాజీపూర్‌కు చెందిన కర్రె కుమార్ గతేడాది కాలంగా సిద్దిపేట పరిసర ప్రాంత గ్రామాల వ్యవసాయ బావి మోటర్లు సర్వీస్ వైర్లను రాత్రిపూట చోరీ చేస్తున్నారు. దొంగిలించిన వైర్లను తగలబెట్టిగా వచ్చి రాగిని దొంగచాటున విక్రయించి ఆ డబ్బులతో జల్సాలు చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో సిద్దిపేట రాజీవ్‌రహదారి వద్ద చెట్ల పొదల్లో దాచిన వైర్లను తీసుకెళ్లేందుకు రాగా, పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు చిక్కారు. వారి వద్ద నుంచి విలువైన వ్యవసాయ మోటర్ కేబుల్‌ను స్వాధీనం చేసుకోని నలుగురిని అరెస్టు చేశామన్నారు.

మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు

అక్కన్నపేట, ఆగస్టు 15 : మర్డర్ కేసులో నిందితుడి అరెస్టు చేసినట్లు హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం అక్కన్నపేట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. మండలంలోని మసిరెడ్డితండాకు చెందిన గుగులోతు రాజు, బీమా అన్నదమ్ముల మధ్య కొన్ని రోజుల నుంచి ఆస్తి తగదా విషయం లో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఈ నెల 12న బీమా అతడి కుమారుడు అనిల్‌తో కలిసి గుగులోతు రాజును కర్రెలతో కొట్టి చంపారు. భూ తగాద విషయంలో గుగులోతు బీమా, అనిల్, లలిత ముగ్గురు కలిసి పథకం ప్రకారం రాజును చంపినట్లు తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో మండలంలోని జనగామ క్రాసింగ్ వద్ద వాహనాల తని ఖీ చేస్తుండగా బీమాను పట్టుకొని విచారించగా నేరం ఒప్పుకున్నారన్నారు. ఎస్సై విజయభాస్కర్, సిబ్బంది ఉన్నారు.

చేర్యాల : కొమురవెల్లిలో జెండావిష్కరించిన అసిస్టెంట్ కమిషనర్ ఏ.బాలాజీ

కోహెడ : పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సురేఖ

దుబ్బాక జూనియర్ సివిల్ కోర్టు వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి తరణి

గజ్వేల్ కోర్టు ఆవరణలో జెండా ఎగురవేస్తున్న జడ్జి ప్రియాంక

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ గుండ్ల బాలమణి, భర్త: శ్రీధర్, R/o. భారత్ నగర్, సిద్దిపేటగారు గ్రామం: రంగధాంపల్లి, రెవెన్యూ గ్రామం: మిట్టపల్లిలోని సర్వే నెంబర్ 1044/ఉ లో గల ప్లాట్ నెం. 237 పార్ట్ (తూర్పు దిశ), విl 167.25 చ.గ. దీని **హద్దులు: తూ:** 24 ఫీl రోడ్, **ప:** ప్లాట్ నెం. 237 పార్ట్ (పడమర దిశ), **ఉ:** ప్లాట్ నెం. 236, **ద:** 24 ఫీl రోడ్ హద్దులుగాగల ప్లాట్‌ను దస్తావేజు నెం. 14943/2022 స.రి.కా. సిద్దిపేట ద్వారా 1) కాసనగొట్టు వసంత, భర్త: నాగరాజు మరియు 2) కొర్తివాడ రజని, భర్త: చంద్రశేఖర్ గారల నుండి కొనుగోలు చేశారు. ఇట్టి ప్లాట్‌ను గుండ్ల బాలమణి, భర్త: శ్రీధర్‌గారు దస్తావేజు నెం. 7099/2024 స.రి.కా. సిద్దిపేట ద్వారా మోతోజి రజిత, భర్త: పి.గోపాల్, R/o. దుద్దెడ గారికి అమ్మడం జరిగింది. ఇట్టి ఆస్తి యొక్క లింక్ దస్తావేజు నెంబర్ 5143/2005 స.రి.కా. సిద్దిపేట గలది ఒరిజినల్ పోయినట్లు గుండ్ల బాలమణిగారు తెలియజేయు చున్నారు. కావున, ఇట్టి ఒరిజినల్ లింక్ దస్తావేజు విషయంలోగాని, ఆస్తి విషయంలోగాని ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు, క్లెయిమ్‌లు ఉన్నచో తగు ఆధారాలతో ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 7 రోజులలోగా వ్రాతపూర్వకంగా నా యొక్క ఆఫీసులో తెలిపి రశీదు పొందగలరు.

Sd/- B. ARUNA, E.VENKATA RAJAM,
Advocates - Siddipet,
9346492925, 9000009382.

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

కార్మికులకు దుస్తులు, వస్తువులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

దుబ్బాక, ఆగస్టు15 : ప్రజారోగ్యంలో ప్రధాన భూమిక పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం దుబ్బాక మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు, సబ్బులు, నూనె తదితర వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సేవలను ఆయన కొనియడారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు వంద మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు.

బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు

దుబ్బాక బాలాజీ దేవాలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా మూడు రోజులుగా ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. గురువారం ఆలయంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొని, స్వామివారిని దర్శించుకున్నా రు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వనితా రెడ్డి, నాయకులు రాజమౌళి, భూం రెడ్డి, కిషన్‌రెడ్డి, స్వామి, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీపీల ఏర్పాటు ఘనత బీఆర్ఎస్‌దే..

మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌ను సన్మానించిన ఆయా తండా వాసులు

మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్‌ను సన్మానిస్తున్న గిరిజనులు

అక్కన్నపేట, ఆగస్టు 15: అక్కన్నపేట మండలంలో కొత్తగా గండిపల్లి, అక్కన్నపేట, రెవెన్యూ గ్రామాల కింద హతీరామ్ అంబనాయక్‌తండా, శ్రీరాంతండా, చౌటకుంటతండా, దాసుతండా, సేవలాల్‌మహారాజుతండా, కెప్టెన్ తండాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి గెజిట్ వచ్చిందన్నారు. గురువారం ఆయా తండాల గిరిజనులు హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్ కుమార్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ కొత్త గ్రామ పంచాయతీల ఏర్పాటు ఘనత బీఆర్ఎస్‌దేననీ, ఇందుకు మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ సహకారం ఎప్పటికి మరువలేనిదన్నారు. మాజీ ఎంపీపీ మాలోతు లక్ష్మి, మాజీ జడ్పీటీసీలు భూక్యమంగ, మాలోతు బీలూనాయక్, సంపత్, లక్ష్మణ్, విజయ్, రవీందర్, శ్రీను, జవహర్ లాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

చేర్యాల, ఆగస్టు 15 : పట్టణానికి చెందిన సీపీఎం నాయకుడు కామ్రేడ్ మెర్గోజు యాదగిరి గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. నాయకులు కొంగరి వెంకట్‌మావో, రాళ్లబండినాగరాజు, ముస్త్యాల ప్రభాకర్, పోలోజు శ్రీహరి, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్లబండి భాస్కర్, తోడెంగల రామచంద్రం, హస్గర్, చందు, రాళ్లబండి నాగభూషణం, రంజిత్ రెడ్డి, ప్రవీణ్, శోభ, రమ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

చేర్యాల, ఆగస్టు 15 : మండలంలోని ముస్త్యాల జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో గురువారం కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం ముస్త్యాల ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సేవా సంఘం అధ్యక్షుడు కొంగరి వెంకట్ మావో మాట్లాడుతూ తల్లి, తండ్రులు కోల్పోయిన విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు అందజేసినట్లు తెలిపారు. పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చూపించిన విద్యార్థులకు జ్ఞాపికలు అందించినట్లు తెలిపారు. పాఠశాలకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎం డీ ఎజాస్, సూర్యనారాయణ, రేపాక కుమార్, చంద్ర మజూందర్, గుండ్ర రవీందర్, డానియల్, రాహుల్ పాల్గొన్నారు.

నేడు వరలక్ష్మీ వత్రాలు

హుస్నాబాద్‌టౌన్, ఆగస్టు 15 : పట్టణంలోని పలు ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వత్రాలను నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలను పురస్కరించుకుని ఆలయాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు.

ఉత్తమ సేవలకు అవార్డులు

మంత్రి, కలెక్టర్, అదనపు కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న ఎజాస్ అహ్మద్

అక్కన్నపేట, ఆగస్టు 15 : మండల వ్యాప్తంగా ఆయా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర రవాణా, బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మనుచౌదరి చేతుల మీదుగా గురువారం అవార్డులను అందజేశారు. అవార్డులు అందుకున్న వారిలో భానోతు జయరాం (ఎంపీడీవో), కవికుమార్ (ఎంపీవో), ప్రభాకర్(ఏపీవో), లక్ష్మీకాంతారావు(పంచాయతీ కార్యదర్శి), సతీశ్ (పంచాయతీ కార్యదర్శి), తిరుపతిరాజ్ (జూనియర్ అసిస్టెంట్ తహసీల్ కార్యాలయం), రంజిత్ (కంప్యూటర్ ఆపరేటర్ మండల పరిషత్), రమేశ్ (మల్టీపర్పస్ వర్కర్ చాపగానితండా జీపీ) ఉన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలకు గానూ అవార్డులతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు. మండలంలో 8 మందికి ఉత్తమ అవార్డులు రావడంపై ఆయా శాఖల అధికారులతో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

అవార్డు అందుకున్న శ్రీకాంత్

సిద్దిపేట టౌన్,ఆగస్టు 15 : ఉత్తమ సేవలు అందించినందుకుగాను సిద్దిపేట ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీకాంత్, ఎజాస్ అహ్మద్‌కి మంతి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో అవార్డు అందజేశారు.

మిరుదొడ్డి ఎంపీడీవో గణేశ్ రెడ్డికి ..

మిరుదొడ్డి, ఆగస్టు 15 మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పనుల్లో జిల్లాలోనే మిరుదొడ్డి మండలం మొదటి వరుసలో ఉంది. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని సిద్దిపేటలో మిరుదొడ్డి ఎంపీడీవో గంగుల గణేశ్‌రెడ్డికి ఉత్తమ ఎంపీడీవోగా ఆవార్డును అందజేశారు.

ఏఈవో రాకేశ్‌కు ఉత్తమ అవార్డు

మద్దూరు(ధూళిమిట్ట), ఆగస్టు 15 : మద్దూరు ఏఈవోగా ఉత్తమ సేవలందించిన రాకేశ్‌కు ప్రభుత్వం ఉత్తమ అవార్డును అందజేసింది. కలెక్టర్ మనుచౌదరి చేతుల మీదుగా రాకేశ్ ఉత్తమ అవార్డును అందుకున్నారు.

విద్యార్థులకు శ్రేయోభిలాషి సంస్థ చేయూత

ములుగు, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ సంస్థ పలు సేవా కార్యక్రమాలతో విద్యార్థులకు చేయూతనందించారు. మండల కేంద్రం ములుగు ప్రాథమిక పాఠశాలలో శ్రేయోభిలాషి, వీపీజే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు విష్ణుజగతి ఆధ్వర్యంలో ఎస్సై విజయ్ కుమార్ చేతుల మీదుగా ములుగు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతుల కోసం మొబైల్ టాప్, 150 మంది విద్యార్థులకు టై, బెల్ట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రికెట్ కిట్‌తో పాటు లక్ష్మక్కపల్లి అంగన్‌వాడీ స్వీపర్‌కు రూ. 12వేల ఆర్థికసాయాన్ని అందించారు. ప్రధానకార్యదర్శి పోరెడ్డి మల్లేశం, శ్రేయోభిలాషి సభ్యులు చాగర్ల గోపాల్ యాదవ్, కడపల్ల కరుణాకర్‌రెడ్డి, సత్యనారాయణ, బాల్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.